# వెన్నెల నీడ



బస్సు స్టాప్‌లో బస్సు(ది)గి ఆదరా బాదరాగా యింటికి వొచ్చేడు జగన్నాధం. సత్యవతి కాఫీకప్పుతో (బ)యరు వొచ్చింది. కప్పు అందుకుంటూ "(వె)రీ గుడ్! ఉత్తమ యిల్లాలు అంటే అలా (ఉ)ండాలి" అంటూ అభినందన పూర్వకంగా చూసేడు. సత్యవతి నిండు ముస్తాబులో వుంది. తెల్లటి గ్లాస్కో చీర. లేత పసు(పు)రంగు జాకెట్టు పొడుగ్గా వదులుగా వు(న్న) జడలో చిన్న జాజుల మాల. సత(్య)వతిని ఆరేళ్లుగా చూస్తున్నా. నిత్యం (కొ)త్తగానే కన్పడుతుంది జగన్నాధం క(ళ్ళ)కి. జగన్నాధం అంత పొడుగూ ఉంటుంది. తెల్లగా, సన్నగా చంబేలీ మొగ్గలా ఉంటుంది. ఆమె అందాన్ని చూసే కానీ కట్నం కూడా అక్కర్లేకుండా వాళ్లు యిస్తా నన్నదే తడవుగా పెళ్ళికి ఒప్పేసుకున్నాడు. సత్యవతి స్కూల్ ఫైనల్ మూడో ఛాన్సులో ప్యాసయింది. అయిదేళ్ళ బాబు మూడేళ్ళ పాప తర్వాత యిప్పుడు మళ్ళీ ఐదోనెల గడుస్తోంది. ఈ సారితో కాన్పులకి ఫుల్‌స్టాప్ పెట్టేసి ఏదయినా పనిచేయాలని ఆలోచిస్తోంది. జగన్నాధం, కాఫీ త్రాగేసి "రెడీయేనా?" అన్నాడు. సత్యవతి నవ్వి "కనపడ లేదా!" అంది. "పద" అన్నాడు. ఇల్లు తాళంవేసి బయలుదేరారు. అయిదేళ్ళ బాబూ, తండ్రి చేయిపుచ్చుకుని నడుస్తోంటే మూడేళ్ళ పాపని తండ్రి ఎత్తుకున్నాడు. సత్యవతి ఠీవిగా రాజహంసలా జడచివరు మోకాళ్ళ మడతదాటి వూగుతోంటే నడుస్తోంది. రోడ్డుమీద వచ్చే పోయేవాళ్ళు కాస్తఆగి సత్యవతి అపురూపమైన అందాన్ని ఒకసారి తృప్తిగా చూసి మరీ సాగిపోతున్నారు, సత్యవతి తనలో తనే గర్వంగా నవ్వుకుంది. సినిమా హాలు చేరుకొని రిజర్వుడు టికెట్టు తీసుకొని వొచ్చేడు జగన్నాధం. భార్యతో ఎప్పుడు సినిమాకు వెళ్ళినా హాలులో అన్నిటిలోకీ పై తరగతికి చెందిన టికెట్టుకే వెళ్తాడు. అందుకనే సాధారణంగా సత్యవతి భర్తని పిక్చర్లకి తీసుకువెళ్ళమని అడగదు. నాలు గయిదు నెలలకికాని ఒక పిక్చరుకి వెళ్ళరు. వాళ్ళు హాలులో అడుగుపెడుతూనే అదిరిపోయేడు జగన్నాధం. అప్పటికీ భర్త వెనకాతల వస్తున్నాడు కదా అని సత్యవతి వెళ్ళి పిల్లలని కూర్చోబెట్టి తనూ కూర్చోబోతోంది.

"హల్లో సార్" అంటూ జగన్నాధం వెనుకవరసలలోకి వెళ్ళటంచూసి వెనక్కి తిరిగింది. ముకుందరావు జగన్నాధాన్ని చూసి మందహాసం చేశాడు. "ఫామిలీతో వొచ్చినట్లున్నారు!" అన్నాడు. జగన్నాధం "అవును" అన్నట్లు తలూపాడు. సినిమా మొదలవడాని కింకా అయిదారు నిమిషాలు వ్యవధి వున్నది. ముకుందరావు పరిశీలనగా సత్యవతి వేపు చూడటం చూసి, జగన్నాధం ప్రాణం చివుక్కుమంది, అయినా తన ముఖంలో తన భావాలు ప్రతిఫలించ నీయకుండా జాగ్రత్త పడ్డాడు. ముకుందరావు భార్య, పిల్లవాడు కూడా వొచ్చేరు,

ముకుందరావు భార్య చామనచాయగా పుష్టిగా వుంటుంది, పిల్లవాడికి రెండేళ్లు

ఉంటాయి. నల్లగా పీలగా ఉన్నాడు. ముకుందరావు భార్య ఆఫీసర్ ద ా అంతా ఒలకబోస్తూ కాలుమీద కాల వేసుకుని ఠీవిగా కూర్చుంది. మీ వాళ్ళవి చూసినట్లు జ్ఞాపకం: వాళ్ళది పీఠాపురమా?' అన్నాడు ముకుందరావు. "అవును: రా యగారి అమ్మాయి ఆవిడ:" అన్నాడు ఉడుకుపోయి జగన్నాథం:

"పేరు సత్యవతి కాదూ:" అన్నాడు ముకుందరావు.

"అవును:" పేలవంగా నవ్వాడు జగన్నాథం. ముకుందం సంతోషంగా జగన్నాథం భుజంతట్టి "ఓరి మనం చుట్టాలమండీ బాబూ: వాళ్ళక్క వెంకటమ్మగారు లేరూ: ఆవిడకు మరిదిని నేను:" అన్నాడు. ఆయన అం సంబరపడటం, తనతో చుట్టరికం కలుపుకోవటం, జగన్నాథంకి అంత ఆనందదాయకంగా లేదు: ముకుందరావు భార్య వీణాదేవికి కూడా ఈ బాదరాయణ సంబంధత్వం అంత వచ్చలేదు: అసంతృప్తిగా కుషన్ కుర్చీలో కదిలి ఇబ్బందిగా నవ్వింది.

"అలాగా:" అన్నాడు జగన్నాథం. ఇంతలో న్యూస్‌రీల్ మొదలయ్యింది. అంతవరకూ భర్త అంత వినయవిధేయతలతో చేతులు నలుపుకుంటూ నిలబడిన పై ఆఫీసర్ని చూసి సత్యవతి మనస్సు చివుక్కుమంది. తన అందానికి ఠీవికీ, రోడ్డుపొడుగూతాగర్వంగా అరవిచ్చుకున్న లేగులాబీ పెదాలతో అరనవ్వు నవ్వుకున్న సత్యవతి హృదయం ఒక్కసారి రెండుచేతులతో తేనెపట్టుని నొక్కినట్టుగా తన హృదయాన్ని ఎవరో నొక్కి అందులోంచి రక్తపుబొట్టు పిండుతున్నంత బాధపొందింది. సినిమా ఎంతో రస్యంగా ఆహ్లాదంగా ఉన్నా తామూ ఖరీదైన కుషన్ కుర్చీల్లో కూర్చొని సినిమా చూసినా ఆ ఆనందానుభూతి కలగలేదు ఆ దంపతులకి. ఆసినిమా అయిపోయినాక

కారుదగ్గర వేచియున్నాడు ముకుందం. వీణాదేవి పిల్లలని ఎక్కించి ముఖం దాచుకు కూర్చుంది. జగన్నాథం సమీపిస్తూండగ

"రండి కారులో దింపేస్తాము. దారేగా మీ యిల్లు:" అంటూ ఆహ్వానించాడు.

"వద్దు రెండి. రిక్షాలో వెళ్ళిపోతాం:" మొహమాటంగా అన్నాడు జగన్నాథం.

"అదేంటండి! మనలో మనకి అరమరికలేమి రండి"అన్నాడుముకుందం.

."రండి: బాగా పొద్దుపోయింది కూడా:" విసుగు కనపడనీయకుండా ఆహ్వానించింది వీణాదేవి: తప్పనిసరిగా ఇంక అందులోనే ఇంటికి వచ్చేశారు. ఇంటికి వచ్చేక పిల్లలకి అన్నాలు పెట్టి నిద్రబుచ్చి రెండు కంచాలలో అన్నం వడ్డించి 'రండి భోజనానికి:' అంది సత్యవతి.

"నా కాకలి కాలేదు నువ్వుతినేయి:" అన్నాడు. సత్యవతికీ అన్నం తిన బుద్ధి కాలేదు.వడ్డించిన అన్నం మళ్ళీ గిన్నెలోకి సర్దేసి వంటగది తలుపువేసి వచ్చి పడుకుంది. ఆ రాత్రి అంతా జగన్నాథం సత్యవతీ ఒక్కడా నిద్రపట్టక దొర్లుతూనే వున్నారు.

మర్నాడు అలసటగా ఉన్నా సత్యవతి లేచి నీళ్ళకాగు క్రింద మంటబెట్టి పెరటిలో పనలు చూసుకుంటోంది. జగన్నాథం లేచి పళ్ళు తోముకుంటున్నాడు. వీధి తలుపు దబదబా బాదినచప్పుడు అయ్యింది: సత్యవతి వెళ్ళి తలుపుతీసింది. ముకుందరావు కళ్ళు వెడల్పుచేసి.

"మీరా" అంది విభ్రాంతగా

వెడల్పుఅయిన ఆ సోగకళ్ళల్లోనికి ముగ్ధురాలయి చూస్తూ.

"నేనే: ఏం రాకూడదా?" అన్నాడు.

"ఎందుకు రాకూడదు? కూర్చోండి:" అక్కడున్న ఈజీచైర్ చూపెట్టి గబగబా పెరటిలో భర్త దగ్గరకు వెళ్ళి.

"మీ ఆఫీసరుగా రొచ్చారు:" అని గబగబా వంటింటిలోనికి వెళ్ళి కాఫీ కలిపి కప్పులో పోసి తెచ్చింది. అప్పటికే జగన్నాథం ఉరుకులుగా పరుగు ఉగా ముఖం కడుక్కొని టవల్‌తో ముఖం తుడుచుకుంటూ "ఏమిటి సార్: మీరు రావటమేమిటి? కబురంపితే నేను వేగం తెమిలి వచ్చేద్దును కదాసార్:" అంటూ గాభరాపడ సాగాను. సత్యవతి చేతిలోని కాఫీకప్పు చూసి

"ఇప్పుడే తీసుకొని వచ్చేను: కాఫీ వద్దు: అర్జంటుగా కాంపుకి వెళ్ళాల్సిన అవసరం వచ్చింది. ఇంక ప్యూన్‌ని పంపి మీరు వొచ్చేదాకా కాచుకు కూర్చోవటం కన్నా మిమ్మల్ని పికప్ చేసుకుపోవచ్చును కదా అని వచ్చేశాను:" అన్నాడు ముకుందరావు.

"ఫరవాలేదు: వుట్టి కాఫీయేగా తీసుకోండి:" అంటూ భార్యచేతిలోని కప్పు సాసరూ అందుకుని ముకుందానికి స్వయంగా అందించాడు జగన్నాథం. భర్తకి ఇంకో కప్పుతో తెచ్చి యిచ్చింది సత్యవతి కాఫీ. ఈ లోగా పాప వచ్చి "అమ్మా:" అంటూ తల్లిచీర కుచ్చెళ్ళని చుట్టుకుంది.

"మీ పాపా. బాగుంది: స్వీట్ ఏంజెల్:" అంటూ పాపని దగ్గరకి తీసు

ఐ. వి. యస్. అచ్యుతవల్లి

కుని ఆపిల్ల బుగ్గలని ముద్దు పెట్టుకున్నాడు. జగన్నాథం బట్టలు వేసుకుని రాంగానే ఇద్దరూ కారులో వెళ్ళిపోయేరు. క్రమక్రమంగా ముకుందం జగన్నాథం ఇంటికి రాకపోకలు హెచ్చించాడు వీణ కూడా దర్జా కొంచెం తగ్గించుకుని రెండుమూడు సార్లు సత్యవతి ఇంటికి వచ్చింది. సత్యవతిని బలవంతంచేసి రెండుమూడుసార్లు వాళ్ళింటికి తీసుకువెళ్ళింది. జగన్నాథం ఎంత ప్రయత్నించినా ముకుందరావు తనకి బంధువు అన్న విషయం ఆఫీసులో దాచలేకపోయేడు. దానితో తోటి గుమాస్తాలలో జగన్నాథం అంటే ఒక విధమైనటువంటి జెలసీ పట్టుకుంది. ఒక వంక తనయింటికి ముకుందరావు తరుచూవస్తూ ఉండటం అతనికి మరీ ఇబ్బంది కలిగించింది. దానితో జగన్నాథానికి తెలియకుండానే సత్యవతి అంటే చిరాకు కలగటం మొదలయింది. మునుపు జగన్నాథం ఇంటికిరాగానే సత్యవతి అలంకరించుకొని ఎదుటపడితేనే కాని ఒప్పుకునే వాడు కాదు. ఒకవేళ ఏ గోపనిలో వుండి ఇది ఏమీ వేసుకోకుండ ఎదుట పడితే "ఏమిటి సత్యా! ఇంత చికాకుగా ఉన్నావు? ఒంట్లో బాగుండలేదా? "అంటూ ఆదుర్దా ప్రకటించేవాడు. ఇప్పుడు సత్యవతి ఎప్పుడయినా అలంకరించుకొని అతని కోసమే ఎదురుచూస్తోన్నట్లు కూర్చుంటే

"ఎప్పుడూ సానిపాపలా సింగారించుకొని కూర్చోవటమేనా నీ పని! ఇద్దరు పిల్లలూ మట్టిలో ఆడుతున్నారు! చూడవేమిటి!" అంటూ విసుక్కోవటం మొదలు పెట్టాడు. జగన్నాథంలోని మార్పుకి కారణం వూహించలేనంత మూర్ఖురాలు కాదు సత్యవతి. తనలో తనే అతని తాపత్రయానికి నవ్వుకునేది! వారం పది రోజులు క్యాంపుకివెళ్ళి ఆ రోజే తిరిగి వొచ్చేడు. జగన్నాథం రాంగానే కాఫీ కలిపి తీసుకొచ్చింది సత్యవతి కాఫీ త్రాగి ఈజీఛైర్‌లో జారబడ్డాడు. ఖాళీకప్పు తీసుకొని లోపలికి వెళ్ళబోతూంటే "అలా కూర్చో!" అన్నాడు. ప్రక్కగా చిన్న స్టూల్ లాగుకొనికూర్చుంది. "ముకుందం అస్తమానం మనయింటికి ఎందుకు వస్తున్నాడంటావ్?" అన్నాడు. సత్యవతి చిన్నగా నవ్వింది.

"ఏమో నాకేం తెలుసు." అంది.

"నిన్ను చూడాలని వస్తున్నాడేమో!" అన్నాడు, సత్యవతి ముఖంలోనికి పరిశీలనగా చూస్తూ.

"చూస్తే చూడనివ్వండి. దానికేం! కళ్ళున్న ప్రతి వాళ్లూ చూడకుండా ఉంటారా!" అన్నది.

"నువ్వు చాలా తెలివయిన దానివి. నీకు అందం ఉందని తగని గర్వం!" అన్నాడు ఎత్తిపొడుపుగా.

"మీ కలాఅనుకుంటే నేనేంచెప్పను. ఒకరిపట్ల ఒకరి ఊహలు ఒకలా ఉండొచ్చును, దానికి నేను బాధ్యురాలనా?" అంది.

"ముకుందానికి ముందు నిన్నిస్తానన్నారుట కదా! మరి ఆ పెళ్లి ఎందుకు జరగలేదు?" అన్నాడు. సత్యవతి నవ్వి.

"నాకు ఆ పెళ్ళి కాలేదు కనుకనే మీ భార్య నయినాను." అంది. జగన్నాథంకి వళ్ళు మండింది.

"వెధవవేళాకోళాలు మానెయ్యి అసలు మీ కెందుకు పెళ్ళికాలేదు?" భర్త కసురుకొంటే సత్యవతికి చిరాకెత్తుకొచ్చింది!

"ఎందుకో ఒకందుకు కాలేదు!" అంది.

"కారణం చెప్పు!" గద్దించాడు.

"అతను చదువు పూర్తికావాలన్నాడు! నన్నుకూడా బాగా చదివించమన్నాడు. నాకు చదువు అంటలేదు. యస్సెసెల్సీలో మూడుసార్లు డింకీలు కొట్టాను. ఇంక చదవలేకపోయేను. ఈ లోగా మీ కిస్తాననటం. మీరు చేసుకొంటా ననటం ఇలా జరిగిపోయింది!"

"నీ అందాన్ని త్రిప్పుకుంటూ, చూసుకోవటమే సరిపోతుంది. నీకు ఇంక పుస్తకాలమీదకు మనసెట్లా పోతుంది!" ఎద్దేవాగా అన్నాడు

"నిజమే!మాఅక్కకూడా నన్ను కాలేజీలకి పంపటానికిష్టపడలేదు. 'హైస్కూళ్ళలో అయితే అంతప్రమాదం ఉండదు. కాలేజీలలో అయితే వయసు వచ్చిన స్టూడెంట్లతో బయటపడటం కష్టం. అనేది మా వెంకటక్క!

"ఆవిడ మరిదేకాదూ ముకుందం!" అన్నాడు.

"ఔను! మా అక్క పిన మామగారికి దత్తత వెళ్లాడు." అన్నది.

"రాకపోకలు బాగానే ఉండేవి కాబోలు!" అన్నాడు.

"మా అక్కవాళ్ళింటికి పెద్ద కోడలు! పండుగలకు పబ్బాలకు ఇతన్ని కూడా వెంటపెట్టుకు వచ్చేది. మా అక్క కాపరానికి వెళ్లేసరికి ఇతనికి పదేళ్ళో పదకొండేళ్లో ఉండేవి అంతే!"

"అయితే చిన్నప్పుడు ఆడుకునేవాళ్ళన్నమాట!"

"సరదాగా ఉండేవాడు. మా యిరుగు పొరుగు పిల్లలంతా ముకుందం వస్తున్నాడంటే ఎంతో సంబరపడిపోయేవారు. కొత్తకొత్త ఆటలన్నీ నేర్పేవాడు మా కందరికీ."

"యిప్పుడు నీకు అతన్ని అతని హోదాని చూసినప్పట్నించీ అతని భార్య కావాల్సిన దానివికదా అనే దుగ్ధ ఏర్పడలేదూ!"

"దుగ్ధ పడినంత మాత్రాన అయిపోతానా? అవనప్పుడు దుగ్ధపడీ ప్రయోజనం ఏమిటి!"

"లోపల ఏడుపుగానేఉందన్న మాట!"

"మీరు పెళ్ళాడనని త్రోసిపుచ్చిన అమ్మాయికి, లక్ష రూపాయలు లాటరీ వొచ్చిందనుకోండి! అయ్యో, నే కపోయి ఆ అమ్మాయిని వదులుకున్నానే అని దుగ్ధగా ఉండదూ? అదృష్టంకోసం. వేచి చూడగల నేర్పు, ఓర్పు ఉన్నవాళ్ళకే లక్ష్మీకటాక్షం కలుగుతుంది!"

"యిలా అవటానికి పీకుపిగ్గు వేయటం లేదూ?"

"ఉన్ననిజం ఒప్పుకుందుకు సిగ్గదేనికి? పెళ్ళికి నెల రోజుల ముందు వరకూ మీ రెవరో నాకూ, నే నెవరో మీకూ తెలియదు. మిమ్మల్ని చూడగానే మా వాళ్ళు మీకు ఇష్టానటం, మీరు నన్ను చూడగానే పెళ్ళిచేసుకుందుకు ఉబలాటపడటం జరిగింది. ఇదంతా అప్పుడు మా వాళ్ళం దరికి నాకు అదృష్టం తరుముకువచ్చి, నన్ను కౌగలించుకున్నట్లు కనిపించింది!

"మరి యిప్పుడు?"

"కనపడటం లేదూ! ముకుందం ఆ రోజు సినిమా హాలులో కనిపించింది మొదలు మీరు అశాంతితో కుమిలిపోతున్నారు? నన్ను అనుమానం ధోరణితో చూస్తున్నారు! భర్తకి సుఖశాంతు లియ్యని భార్య దురదృష్టవంతురాలు కాదా? ఇప్పుడు ముకుందంగురించి నాకేం తెలియదని అబద్ధాలాడతా ననుకోండి! మీరింకా మనసులో మల్లాగుల్లాలు పడిపోతారు! బంధువయినప్పుడు మా ఇంటికి అతను రాలేదని ఎలా అబద్ధాలాడను? ఈడూ జోడూ కుదిరి, చూడ ముచ్చటగా, అబ్బాయి. అమ్మాయి వుంటే వాళ్ళకి పెళ్ళిచేయాలని సంబరాలు పడటం పెద్ద వాళ్ళ తప్పా? విధి అనండి. ఇంకేదయినా అనండి. మనం అనుకున్నట్లు జరగటం మాటికి తొంభై మందిపట్ల జరగదు. అంత మాత్రాన్న అందరూ లేనిపోనివి



వూహించుకుని జీవితాన్నిలా అశాంతిపాలు చేసుకోరు!" అంది,

"నేను మాత్రం ఇన్నాళ్ళూ వూరుకో లేదేమిటి!" అన్నాడు,

"నయమే! ఈ సారి తేలికపడగానే ఏదన్నా ఉద్యోగంలో చేరదా మను కొన్నాను, మీ కింత నసుగుడు వున్నదని నాకు తెలీనే తెలియదు!" అంది నవ్వుతూ.

"భార్యా రూపవతీ శత్రుః అని ఎందు కనేవారో నా కిప్పుడు తెలిసివచ్చింది. అస్తమానం ముకుందం మనింటి చుట్టూ తిరగటం నా కెంతో అసహ్యంగావుంది. యింతమంది ఆఫీసర్లక్రింద పనిచేశాను. ఎవరన్నా మనింటికి వచ్చేరా? తోటివాళ్ళు

నేనేదో పాముకుని తిరుగ తు న్నా న ని ఏడుస్తారు. పై ఆఫీసరుని మా యింటికి రావద్దని ఎలా చెప్పేది? యిదంతా నలు గురికీ తెలిస్తే ఎంత అమర్యాదగా ఉంటుంది!'' అన్నాడు ము ంమాడ్చుకొని.

''భలేవారే!మీరు అన్నీ లేనిపోనివన్నీ వూహించుకుంటున్నారు. అతను మనకు బంధువు కనక వస్తున్నాడ . అతను ఎంత హోదాలో వున్నా ంధువు లెంత మామూలు పరిస్థితులలో వున్నా అతను మర్చిపోడని తన గర్వ నం నలుగురికీ చాటాలని అతను రాక కలు సాగిస్తు న్నాడు.తన ఐశ్వర్యంప్ర ర్శింపుకుందుకు ప్రేక్షకురాలినిచేరికానని జాదేవి సంబర పడుతూంది! దానికి మీరు బాధపడిపోయి, నన్ను అవిధి పెట్టేస్తున్నా రు. పెళ్ళయిన కొత్తలో మీరు నన్ను స్నేహితుడింటికి తీసుకువెళ్ళి 'నా మిసెస్, నా మిసెస్' అంటూ పరిచయం చే వారు వాళ్ళూ ''వర్ హేవింగ్ ఎ ఛా ర్మింగ్ వైఫ్'' అంటూ కంగ్రాట్యులేష న్ చేస్తూంటే యింటికి రాగానే ''నిన్ను చూస్తే నా కెంతో గర్వంగా వుంది సత్యా! అంటూ, వూపిరి సలపకుండా మ ద్దులలో ఉక్కిరి బిక్కిరి చేసేవారు. మీ ప్రేమానురాగాల కోసం ఈ అందం జీ తాంతం నన్ను అంటిపెట్టుకొని వుండేల చేయమని భగ వంతునికి మనసారా మొక్కేదాన్ని. యిప్పుడు ముగ్గురుపిల్లల తల్లిని పట్టుకుని ఇల్లాంటి మాటలు అంట న్నారు. అసలు నేను అందమయినదా అని మీరు పదిసార్లు అంటూంటే నిజం కాబోలు అనుకుందేదాన్ని. పెళ్ళి నప్పుడు నేను అందగత్తెనని నేను నుకోనే లేదు. ఎవరువచ్చి చూసుకున్నా పిల్ల నచ్చింది. కాని. అరువుదువేలు కట్నం కావాలి లేక పోతే ఆరువేలు కట్నం అంటూ బేరాలు సాగించేవారు. మీరుకట్నం అక్కర్లేకుండా పెళ్ళిచేసుకుంటే నిజం నా అదృష్టం అని మురిసిపోయాను. కాని నా అందానికి మీరు పెళ్ళి అనే మంత్రదండం ఆయు ధం వుపయోగించారు అనుకోలేక పోయాను.'' అంది సత్యవతి.

మళ్ళీ కాసేపు వూరుకుని మునుపు పెళ్ళి అయిన కొత్తలో నా అందం మీకు గర్వ కారణం అయింది. ఇప్పుడు అవ మానా కారణం అవుతోంది. ఆరేళ్ళు సంసారం సాగించేక మీకు నా అందం పట్ల ఏర్పడిన అభిప్రాయం ఇదన్నమాట అంది సత్యవతి. జగన్నాథం మాట్లాడ లేదు తలక్రింద రెండుచేతులు పెట్టుకుని ఆలోచనలోకి జారేడు. పిల్లలిద్దరూ లోపలకు వచ్చి తల్లిదగ్గరకు చేరేరు. పిల్లని ఎత్తుకుని బాబుని తీసుకుని వంటిం ట్లోకి వెళ్ళిపోయింది సత్యవతి.

* * *

సత్యవతి యిద్దరు పిల్లలతో గుమ్మం ముందు రిక్షా దిగుతోంటే కళ్ళు నలుము కుని చూసేడు రామయ్య.

ఎవరదీ....సత్యవతే!'' నమ్మలేనట్లు అన్నాడు.

'నేనే, నాన్నా!'' అంది.

మనుమలు యిద్దర్ని దగ్గరికి తీసుకుని ''వెంకటా! మనింటికి ఎవరొచ్చారో చూ !'' అని లోపలికి కేకేశాడు.

రామయ్యకి అయిదుగురు ఆడపిల్లలు; ఇద్దరు మగపిల్లలు వెంకటమ్మ పెద్ద కూతురు. ఆయిదో పిల్ల సత్యవతి. మిగిలిన ముగ్గురు కూతుళ్లూ మగపిల్లలూ అందరూ తలొక వూళ్లోనూ ఉన్నారు. సత్యవతి ఆఖరు పిల్ల అవటం పుట్టగానే తల్లి దూరమవటం నించి అందరి పిల్ల కన్న సత్యవతి అంటే చూపువాసి ప్రేమ ఎక్కువ. వెంకటమ్మకి చిన్నప్పుడే భర్త పోయాడు, ఇద్దరు మగపిల్లలు ఉన్నారు. భర్త వేపు వారు యిచ్చిన కొద్దో-గొప్పో డబ్బు తీసుకుని తండ్రి దగ్గరే ఉంటోంది. రామయ్యస్కూలుమాస్టరుచేసి రిటయిరయి నాడు. వెంకటమ్మ బయటకి వచ్చి చెల్లెల్ని చూసి—

''నువ్వా? మీ ఆయనేడీ?'' అంది.


''ఆయనకి ఆఫీసో....'' అంది సత్యవతి.

''నిన్ను వదిలి వుండగలిగేడూ, జగన్నాథం?'' అంది చెల్లెల్ని వంటిం ట్లోకి తీసుకువెళ్ళి పీట వేసి కూర్చో పెడుతూ.

''అహా! ఎందుకుండలేరు. ఇంక ఆ వెర్రి అంతా దిగింది.'' వెటకారంగా అంది సత్యవతి.

పెళ్ళి అయి ఆరేళ్ళు కావస్తోన్న సత్యవతి ఎప్పుడూ పుట్టింటికి రాలేదు. జగన్నాథానికి తల్లీ-తండ్రీ లేరు. చెప్పుకో తగ్గ ఆస్తిపాస్తులూ లేవు. పినతండ్రులూ మేనమామలూ, అందరూ తలొక చెయ్యీ వేసి జగన్నాథం చేత డిగ్రీ తీసుకో గలిగేట్లు చేసారు. మళ్ళీ వాళ్ళే అందరి కాళ్ళూ పట్టుకుని జగన్నాథానికి ఉద్యోగం వచ్చేట్లు చేసి లోకం మీదికి వదిలి భుజాలు విశ్రింతగా తడుముకున్నారు.... సత్యవతికి పెళ్ళికొడుకుల కళ్ళని కట్టివేసే అందచందాలున్నా రామయ్యకి పెళ్ళి కొడుకుల తండ్రుల కాళ్ళని కదలకుండా బంధాలు వేయకలిగే ఆర్థిక స్తోమతు లేదు. సత్యవతి వోణీలు వేసే కాలం నించీ సంబంధాలు వెతుకుతూనే ఉన్నారు.... బంగారు తీగలాంటి సత్యవతి. ఎనిమిదో తరగతి చదువుతూన్నప్పుడు వెంకటమ్మ మాట వరుసకు, ముకుందరావుని చేసు కొమ్మని పినమామగారిని అడిగింది.... ఆయన పెద్ద ఆస్తిపాస్తులు ఉన్నవాడు కాడు. రెండెకరాల పల్లం అర ఎకర మామిడి తోటా ఉన్నాయి. వాటికే ముకుందాన్ని దగ్గరకు తీసుకుని వడుగు చేసి దత్తత చేసుకున్నాడు. ఆయన

సత్యవతిని కోడల్నిగా ముకుందుకు అంగీకరించేడు. ముకుందం తను పెద్ద చదువు చదువుకోవాలనీ అంతవరకూ పెళ్ళి చేసుకోననీ సత్యవతిని కూడా చది వించమనీ చెప్పాడు. ఆ మాట రామయ్య సత్యవతి నమ్మేరు కాని వెంకటమ్మ నమ్మలేదు. తండ్రి బాగా తిరుగుతూండ గానే చెల్లెలు పెళ్ళి చేయించాలని వెంక టమ్మ పట్టుదల. అతను చేసుకుంటా నన్నాడు అని సంబంధాలు చూడకుండా కూర్చుంటే తీరా మోసి అప్పుడు చేసుకో నంటే? సత్యవతి ఒక్కొక్క క్లాసులో రెండేసి ఏళ్ళు కూర్చునేది. ముకుందం ప్రతీ క్లాసూ ఫస్టు మార్కులతో ప్యాసయే వాడు. ఎం. ఎ లో యూనివర్సిటీకి ఫస్టు వొచ్చేడు. ఈలోగా సత్యవతి స్కూల్ ఫైనల్ మటుకు ప్యాసయింది. అప్పటికే ఆ పిల్లకి పందొమ్మిది నిండేయి ఈలోగా రెండు మూడు సంబంధాలు తప్పిపోగా మళ్ళీ ఒకసారి రామయ్య ముకుందాన్ని కదిపాడు. 'మీ అమ్మాయిని కాలేజీలో జేర్పించండి. ఈలోగా నేను కంపిటీషన్ ఎగ్జామ్సుకి చదువుకోవాలి' అన్నాడు.... అప్పుడు రామయ్యకూడా యిక లాభం లేదనిభయపడిపోయేడు. ఇన్నాళ్ళూ ఆషా మాషీగా సంబంధాలు చూస్తోన్న 'ముకుం ద'ంవి మనస్సులో వుంచుకు వాడు.... తర్వాత చాలా సంబంధాలు చూసినా అందరూ కట్నాలు అయిదారువేలు అడిగే వారే. వాళ్ళూ సత్యవతి పెళ్ళి ఎల్లా చేయాలా అని తికమక పడుతున్న సమ యంలో జగన్నాధం తటస్థపడ్డాడు.... రెండొందలు తెచ్చుకుంటున్నాడు. బి. ఎ ప్యాసు అయినాడు. ముఖ్యంగా జగన్నా థానికి ఇరస్తా పరస్తా అతని సంపాదన మీద ఆధారపడిన వాళ్లెవరు లేరు. రామయ్య సంబంధాలు తిరగేసి తిర గేయగా జగన్నాధం అతనికి నచ్చిన అక్కకొడుకై తేలాడు. పెళ్ళి అయి నప్పట్నించీ జగన్నాధం సత్యవతి అంటే



వెర్రి వ్యామోహంతో వుండేవాడు. పురు ళ్ళకి కూడా వెంకటమ్మని పిలిపించి తను ఉన్న వూళ్లోనే పురుళ్లు జరిగేలా చూసే వాడు. అందుకనే వెంకటమ్మ సత్యవతి హఠాత్తుగా రావటం చూసి కొంచెం ఆశ్చర్య పోయింది.

''పురుడు వచ్చేదాకా వుంటావా? ఏమన్నాడు జగన్నాధం?....'' అంది వెంకటమ్మ.

''పురుడు ఇక్కడ్నే పోసుకుంటాను. ఇంకో వారంలో ఆరో నెల వస్తుంది. బొత్తిగా చేసుకోలేక పోతున్నాను. అందు చేత పంపేసారు'' అంది సత్యవతి.

''అన్నయ్యలు వొస్తున్నారా? నీ కొడుకు లేరే?'' అంది అక్కగారిని.

''వొస్తున్నారు. వాళ్ళ సంసారాలూ పెరిగాయి. నా పిల్లలు పెద్ద చదువుల్లోకి వొచ్చేరుగా. పట్నంలో జేరేరు. చిట్టి క్కయ్య దగ్గర చిన్నవాడుంటున్నాడు. పెద్దాడు హాస్టల్లో జేరాడు. నన్నూ-నాన్ననీ వాళ్ళ దగ్గరకు వచ్చి వుండమంటారు. అన్నయ్యలు. వాళ్ళే అడుగూ బొడుగూతో కాలక్షేపం చేస్తుంటే మేము కూడా ఎందుకు? పెద్ద కాలంలో నాన్నకి చేసేం దుకు నేను ఉన్నాను కదా? చటుక్కున ఏదన్నా తినాలన్నా చేసి పెట్టుకోగలను. అక్కడ పిల్లా జెల్లాతో పది మందిలో నాన్నకి సౌకర్యం ఏం జరుగుతుంది?'' అంది వెంకటమ్మ.

సత్యవతి వచ్చిందని తెలియగానే అన్నలూ అక్కలూ అందరూ తలొక సారీ వచ్చి చూసి అయిదో పదో చేతిలో పెట్టి వెళ్ళిపోయేరు. రోజులు గడుస్తు న్నాయి. జగన్నాధం రోజుకో ఉత్తరం వ్రాస్తాడనీ వారానికి నాలుగు సార్లు వస్తా డనీ అనుకున్నది వెంకటమ్మ. నెలలు నిండుతోన్నా జగన్నాధం దించి ఉత్తరం రావటం కానీ అతను రావటం కానీ జరగక పోవటంతో ఒక రోజు చెల్లెల్ని నిలేసింది.

''ఏమన్నా పోట్లాడుకున్నా రేమిటి?'' అంది.

''ఎందుకు పోట్లాడుకోకూడదూ? ఎదురు ప్రశ్న వేసింది సత్యవతి.

వెంకటమ్మ నిర్ధారణ చేసుకుంది.

''అయితే అంత ముఖాలు కూడా చూసుకోనంత పోట్లాట ఎలా వచ్చింది ముగ్గురు పిల్లల తల్లిని ఏం చేయదలచు కున్నాడు?'' అంది వెంకటమ్మ. సత్యవతి విందుగా నవ్వింది.

''అక్కా! ఆడదాని దౌర్భాగ్యం

ఇక్కడే ఉంది. బిడ్డతల్లి అవగానే స్త్రీ ఇంక సర్వ ప్రపంచాన్ని మాతృ మమతతోనే చూస్తుంది. స్త్రీలోని మాతృత్వాన్ని ఎక్కడో రామకృష్ణ పరమహంసలాంటి మహనీయులు తప్ప మామూలు మగవాళ్ళ కామెర్ల కళ్ళు చూడలేవు. స్త్రీలో మహత్తరమైన మాతృత్వ భావం చూడగలిగే మగవాళ్ళే వుంటే లోకంలో స్త్రీలు ఇంతలా దిగజారిపోవాల్సిన అవసరమే లేదు. ముగ్గురు పిల్లల తల్లిని నేను అనుకుంటాను. కాని అతనికి నేను తల్లిలా కనపడటం లేదు. ఇంకా రంగుల సింగారించే సీతాకోకచిలుకలాంటి కన్నె ప్రేయసిలానే కనుపిస్తున్నాను కాబోలు "అంది.

"అసలు జరిగిన దేమిటో చెప్పు నాన్నచేత వుత్తరమయినా వ్రాయిస్తాము" అంది వెంకటమ్మ.

"ఉత్తరం. పత్తరం అంటూ నాన్న నీ పెద్దకాలంలో బేజారు పాలు చేయకు పురుడూ పుణ్యం వెళ్ళనీయి నా అంతట నేనే వెళతాను. పిల్లలకోసమన్నా కొంచెం ఆలోచించ లేరేమిటి?" అంటూ జరిగినదంతా చెప్పింది. అంతావిని వెంకటమ్మ "ఎన్ని యుగాలు గడచినా ఎంత నాగరికత ప్రబలినా ఈ మగాళ్ళ "కుచ్చిత బుద్ధి" పోలేదు ఎంచేతో! అందాన్ని స్వంతం చేసుకునేదాకా వున్న తహతహ అందాన్ని గౌరవించాలని వుండదు ఎంచేతో?" అంటూ నిట్టూర్చింది.

"అంతేలే మరీనాసిరకం మనస్తత్వం వదుల్చుకోలేరు" అంది సత్యవతి.

సత్యవతి కీ సారీ "బాబే" కలిగాడు. దబ్బపండులా వున్న బాబుని గాపి మురిసిపోయింది. రామయ్య మనుమణ్ణి చూస్తూ.

"జగన్నాథం అదృష్టవంతుడే! మళ్ళీ కొడుకే కలిగాడు" అంటూ. వెంటనే వైరు ఇచ్చేడు. "టెలిగ్రాం" చదువుతూనే జగన్నాధం రెక్కలు కట్టుకున్నట్లు వచ్చివాలేడు సత్యవతి లోలోపల ఆశ్చర్యపోయింది. పిల్లలిద్దరూ "నాన్నా!నాన్నా" అంటూ చుట్టుకు చుట్టుకు తిరుగుతోంటే ముసలి మామగారు, వదినెగారు, ఆప్యాయంగా కుశల ప్రశ్నలు వేస్తూంటే. అలౌకికమైన ఈ గృహ వాతావరణానికి సేద దీరినట్లు అన్పించింది జగన్నాథం మనస్సు పదకొండో రోజున బాలసారె కాగానే "ఇంక రెండు రోజుల్లో మీ చెల్లెల్ని ప్రయాణం చేయించండి," అన్నాడు జగన్నాధం.

"అల్లాగే బాబూ!" అంటూ వంటింట్లోకి వెళ్ళింది వెంకటమ్మ. అసురసంధ్య వేళ పిల్లవాడికి ఆముదంరాసి సాంబ్రాణి పొగ వేస్తూన్న సత్యవతి వద్దకు వచ్చేడు.

"నీకు సాయం అక్కయ్యనీ నాన్నగారినీ కూడా రమ్మన్నాను. నీకు మూడో నెల వచ్చే దాకా, సందడిగా వుంటారు." అన్నాడు.

"ఈ ముక్క నాలుగునెల్లు ఒంటరిగా వుండేటప్పటికి తెలిసిందా తమరికి?" వెటకారంగా అంది.

"లేదు. లేదు, సత్యాన్వేషణకి నాలుగు నెలలు పట్టింది!" అన్నాడు జగన్నాధం.

"ఏమిటి ఆ సత్యాన్వేషణ! సత్యం లభించిందా?" కళ్ళతో నవ్వుతూ అంది.

"ఆహా లభించింది." అన్నాడు.

"ఏ రూపంలో?" అన్నది.

"అనూరాధ రూపంలో లభించింది" అన్నాడు గంభీరంగా.

"ఓహో! ఎవరా రాధ? ఏమీ కథ!" అంది. పిల్లాడిని వొళ్లో అడ్డంగా పడుకోబెట్టుకుంటూ సత్యవతి.

"రాధవాళ్ళు నేను చదువుకునే రోజుల్లో మామామయ్యగారింట్లో అద్దెకుండేవారు."

"మీరు ప్రేమించుకున్నారు?"

"ఆగు మరి అడ్డం చెప్పకు. ఆ రోజుల్లో రాధవాళ్ళ నాన్నగారు వాళ్ళూ మధ్యతరగతి కుటుంబీకులే. రాధవాళ్ళు మీకుమల్లేనే నలుగు రయిదుగురు అక్కచెల్లెళ్ళున్నారు. రాధ అక్కని ఆ రోజుల్లోనే దూరపు బంధువు లెవరికో పెండ్లి ఇచ్చేరట. రాధ నేనూ చిన్నతనంలో ఆడుకుంటూండేవాళ్ళం. సిగ్గుపడే వయసు వచ్చేక మేమిద్దరం పెళ్ళి చేసుకుందామనుకున్నాం. మా మామయ్యలు వాళ్ళ నాన్న గారు కూడా ఈ నిర్ణయంలోనే వున్నారనేది రాధ. కొన్నాళ్ళకి వాళ్ళనాన్నగారి కింకో వూరు ట్రాన్స్ఫర్ అయ్యింది. నేను చదువు పూర్తిచేసుకొని. వుద్యోగం దొరకగానే వాళ్ళమ్మట వచ్చేశాను. నాకు వుద్యోగం అవగానే మామయ్యలు రాధ నాన్నగారికి వుత్తరం వ్రాసేరుట. జవాబు రాకపోతే మా చిన్నాన్న స్వయంగా వెళ్ళి వాళ్ళ ఐశ్వర్యం వైభోగం అదీ కళ్ళారా చూసి వాళ్ళ సంబంధం మన తాహతుకి దిగిరాదని చెప్పేడు."

"మీరు ఆశ వదిలేసుకున్నారు!" అంది సత్యవతి.

"నే నెప్పుడూ అంతఆశ పెట్టుకోలేదు. రాధ నల్లగా వుంటుంది. మొన్న ముకుందంగారింటిలో కన్పించింది. ఇంతకీ వీణాదేవి ఎవరో తెలుసా?" అన్నాడు.

---

టీచరు : రామూ! అమోనియాకు, నిమోనియాకు తేడా ఏమిట్రా?

రాము : అమోనియ సీసాలతోను, నిమోనియా శరీరంతో వస్తుందండి.

—వై. వి రమణమూర్తి, విజయవాడ-2,

పాఠకులకు

దీపావళి శుభాకాంక్షలు

# ఏషియాటిక్ ట్రేడర్సు

(రిజిష్టర్డు)

హెడ్ ఆఫీసు:
కాంగ్రెస్ ఆఫీస్ రోడ్
విజయవాడ - 2
ఫోన్: నెం. 6[illegible]35 & 7560

బ్రాంచి:
హిమయత్ నగర్
హైదరాబాదు - 1
ఫోన్: నెం. 35707 & 32604

డిస్ట్రిబ్యూటర్సు:

యాబట్ లేబరేటరీస్ (ఇండియా) ప్రై॥ లిమిటెడ్ బొంబాయి-1
డాల్ఫిన్ లేబరేటరీస్ ప్రై॥ లిమిటెడ్: కలకత్తా-20
జాన్సన్ అండ్ జాన్సన్ లిమిటెడ్: బొంబాయి-26

"ఎందుకు తెలియదు? మీ ప్రేయసి అక్కగా రయివుంటుంది!"

"కరెక్ట్! నువ్వు చాలా తెలివయిన దానివి సత్యా! అందం వున్నచోట బుద్ధి మాంద్యం వుంటుందంటారు. కానీ నీకు అందాన్ని మించిన చురుకుతనం, తెలివీ వున్నాయి." అన్నాడు. సత్యవతి మూతి ముడిచింది.

"మీరు మళ్ళీ స్తుతిపాఠాలు మొదలు పెట్టారే?" అంది.

"నేనెప్పుడూ నిన్ను స్తోత్రం చేస్తూనే వుండాలి. లేకపోతే అలిగి పారిపోతావు కదా!" అన్నాడు జగన్నాథం.

"అసలు అలక అనేది వుంటే మీతో మాటే మాట్లాడను. నాకు వంట్లో నీరసం ఎక్కువయి పోయింది. దానికి తోడు మీ చిరాకు ఒకటి. చీటికి మాటికీ ముకుందం రాకపోకలు. చిన్న పిల్లల అల్లరి; అందు కని రెస్టుగా వుంటుందని వచ్చేసాను. మీకూ నేను లేకుండా వుంటే నా విలువ- నా ఉనికిలోని విందుతనం తెలిసి వస్తుంది. అంచేత మీరు విసుగ్గా మీ ఇంటికి వెళ్ళు అవగానే వచ్చేసాను. మీరూ కొంచెం ఆలోచించుకుందుకు వ్యవధి యివ్వాలిగా మరి!" అంది సత్యవతి.

"మీ ఆడవాళ్లలా అయినా, బ్రతక నేర్చినవాళ్ళు సత్యా! అనూరాధే చూడు. నేను పలకరించినా ముభావంగా వూరుకుంది తప్ప మునుపటంత కలుపుగోలుతనంగా మాటే మాట్లాడలేదు! నాకు వళ్ళు మండింది. మా పూర్వ స్నేహం అంతా గట్టిగా గొంతెత్తి అరవాలనిపించింది. మళ్ళీ జాలి వేసింది. పాపం- ఆడది. పెద్ద పొజిషన్‌లో ఉన్న భర్తతో సంసారం చేసుకుంటోంది. బోలెడు బలగం ఉన్నవాళ్లు అనవసరంగా ఎందుకు రచ్చకీడ్చటం! పైగా అందువల్ల నాకు లాభం ఏమీ రాదు సరికదా ముకుందానికి తెలిస్తే నాపై బాడ్ ఒపీనియన్ ఏర్పరుచుకుందుకు కూడా అవకాశం వుంది.... ఎందుకో జీవితం ఒక మలుపు తిరిగింది. ఇప్పుడు యిక కావేషాలూ కార్పణ్యాలూ పెట్టుకోవటం అనవసరం కాదూ?"

"అనూరాధ మీతో మునుపట్లా ఫ్రీగా వుంటె మీరు నన్ననుమానించే వుండేవారు కదూ! ఒక వ్యక్తి ప్రవర్తన పట్టి ఇంకో వ్యక్తిని పరీక్ష చేయబూనటం చాలా సాహసం. ఎవరి ప్రవృత్తి వారిది, ఎవరి వ్యక్తిత్వం వారిది!...." అంది సత్యవతి.

"అదీ నిజమే కాని ఆవేశంలో అంత వివేకంగా ఆలోచించుకోలేము. ఆవేశంలో ఏమేమో అనేసుకుంటాము. తరువాత తీరిగ్గా చర్విత చరణం చేసుకుంటే మన ప్రవర్తన మనకే విడ్డూరంగా కన్పడుతుంది. నీలాంటి అభిమాన ధనులతో నాలాంటి అవివేకపు ఆవేశపరుడు జత పడితే వ్యర్థ ప్రలాపాలూ అవమానాలూ పోట్లాటలూ తప్పవనుకుంటాను...." అన్నాడు.

"ఏమయినా పెళ్ళి అయిన స్త్రీని తన కన్నెప్రాయపు కలలతో సంబంధం వుంచుకుంటుందని వేధించటం చాలా తప్పు. తల్లి అయిన స్త్రీ ఎంతకీ తన యిల్లూ తన సంసారం తన పిల్లలూ- ఈ పరిధిలోనే పరిభ్రమిస్తూ వుంటుంది. అదే కన్నెపిల్ల అయితే తనని రాజకుమారుడూ నలకూబరుడూ కుబేరుడూ వరించాలని కలలు కంటూ వుంటుంది. కలల సాగరంలోంచి ఒడ్డుకి చేరుకుని బ్రతుకులోని నిజంని అనుభవిస్తూన్న సంసార స్త్రీని గౌరవించటం నేర్చుకోని 'భర్త' భర్తగా అర్హుడే కాదు." అంది ఆవేశంగా.

"బాబోయ్! పెద్ద మాటే అనేశావు. క్షమించేయ్ యీ సారికి. ఇంకెప్పుడయినా యిల్లాంటి పొరపాటు జరిగితే లెంపలు వాయించుదువు గాని!...." అన్నాడు జగన్నాథం నవ్వుతూ.

"ఇప్పుడు అంతకి తక్కువ శిక్ష ఏమిటో మరి." అంది సత్యవతి మ్లానంగా నవ్వేస్తూ. *

